# ఆస్తుల అటాచ్‌మెంట్

- 45లక్షల విలువ చేసే ఐదు వాహనాలు స్వాధీనం
- ఏడుగురు ప్రధాన నిందితుల నుంచి సమాచారం సేకరణ



**టీ మీడియా,ఏప్రిల్2 ,ఖమ్మం బ్యూరో :** భూదాన్, ప్రభుత్వ భూములను పేదలకు ఆశగా చూపి దందాలు సాగించిన వారిపై పోలీస్ శాఖ సీరియస్‌గా చర్యలు తీసుకుంటోంది. పేద ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసి కూడబెట్టుకున్న వారిని ఇప్పటికే గుర్తించి కేసులు నమోదు చేసిన ఖమ్మం పోలీసులు..ఇప్పుడు వారి ఆస్తుల అటాచ్మెంట్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిందితుల

మిగతా 4లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 80
సంచిక : 199
పేజీలు : 4

శుక్రవారం, ఏప్రిల్ 03, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# కూసుమంచిలో ధరిణి కుంభకోణం

## -రూ. 80 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేట్‌కి మార్పు



అసైన్డ్ భూమి లో పాలి హోస్,బెడ్

### -బై నెంబర్ల ద్వారా రియల్ వెంచర్లు

**టి మీడియా, ఏప్రిల్ 2 , ఖమ్మం:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువు రెవిన్యూ పరిధిలో సుమారు రూ. 80 కోట్ల విలువైన సీలింగ్ భూమి అక్రమంగా ప్రైవేట్‌కి మార్చబడినట్లు ఆరోపణలు ఉన్నాయి.బై నంబర్లు వేయడం ద్వారా ధరిణి (భూ రికార్డు) ను అడ్డం పెట్టి రియల్ వెంచర్లకు మార్చారు. ఈ అక్రమాలు గత ప్రభుత్వ కాలంలో జరిగాయని, వెనుక పెద్ద భుజారులు ఉన్నారని సమాచారం.కీలక డాక్యుమెంట్లు, స్థానిక రెవిన్యూ, ఖమ్మం ఆర్‌డివో కార్యాలయాల నుండి రికార్డులు మాయ చేసారని టి మీడియా గుర్తించింది. భూభారతి పైలెట్ ప్రాజెక్ట్‌లో సుమారు వందల కోట్లు విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేట్‌గా మార్చబడింది. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న భూములు కూడా అక్రమంగా మార్చబడ్డాయని సమాచారం. బై నంబర్లను ఉపయోగించి ధరిణి (భూ రికార్డు) అడ్డం పెట్టి రియల్ వెంచర్లకు భూమి మార్చబడినట్లు టి మీడియా కీలక పత్రాల ద్వారా తేలింది.భూభారతి పైలెట్ ప్రాజెక్ట్‌లో జరిగే అక్రమాలను సరిచూసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి

### టి మీడియా వద్ద కీలక పత్రాలు

1964–65 పహాణి, 1996 లో సీలింగ్ భూమి స్వాదీన పంచనామాల కాయితాలు, 2014 తరువాత రికార్డుల ట్యాంపరింగ్, 1965 లో పుట్టిన వ్యక్తి 1960 లోనే భూమి కొన్నట్లు చూపించిన సాదా బైనామా, ప్రైవేట్ భూములుగా మార్చిన పత్రాలు, రైతుల బంధు పొందిన పత్రాలు.




హైవే వెంబడి ధరణి దందా ల కోసం షెడ్ (ఫైల్ )

### మండలం స్థాయిలో పరిస్థితి

2006 డిసెంబర్ 31 ప్రకారం, కూసుమంచి మండలంలోని 18 గ్రామాలకు చెందిన 988 మంది రాజ, రాు, దీజలకు 1930 ఎకరాలు భూమి కేటాయించబడింది. కానీ జాతీయ రహదారి సమీపంలోని విలువైన భూములను బై నంబర్ల ద్వారా సుమారు 1000 ఎకరాలు ప్రైవేట్‌గా మార్చారనే ఆరోపణలు ఉన్నాయి. జుజ్జులరావు, పెట, పాలెరు, కూసుమంచి రెవిన్యూ పరిధిలో భారీగా భూరికార్డులు ట్యాంపర్ చేయబడ్డాయి.

### నాటి అధికారులుకు ముడుపులు

కూసుమంచి పరిధిలో పని చేసిన కొన్ని అధికారులు, ఉద్యోగులు భారీ ముడుపులు స్వీకరించారని సమాచారం. ఖమ్మం, సూర్యాపేట ప్రాంతాల్లో రిటైర్ అయిన ఉద్యోగులకు



1996 సీలింగ్ భూమిపంచనామ పత్రం

విలాసవంతమైన భవనాలు, ఆస్తులు లభించాయని టి మీడియా పేర్కొంది.

### అసైన్‌డ్ భూమిలో సెటిల్‌మెంట్ కేంద్రం

జీళ్లచెరువు రెవిన్యూ పరిధిలో జాతీయ రహదారి సమీపంలోని అసైన్‌డ్ భూమిలో సుమారు 10 ఎకరాలు 10 సంవత్సరాల పాటు ఒక ప్రజాప్రతినిధి అధీనంలో ఉంచి షెడ్ నిర్మించారు. అందులో బెడ్‌లు, కుర్చీలు ఏర్పాటు చేయబడ్డాయి, విద్యుత్ అధికారులు ఉచిత డైరెక్ట్ కనెక్షన్ కూడా ఇచ్చారు. హైవే నుండి షెడ్‌కి ప్రత్యేక రోడ్ ఏర్పాట్లు కూడా అయ్యాయి. ప్రస్తుతం కూడా మండల స్థాయి ధరిణి అక్రమాల కేంద్రంగా ఈ షెడ్ ఉంటుందని ఆరోపణలు ఉన్నాయి.

భూభారతి పైలెట్ ప్రాజెక్ట్‌లో జరిగిన అక్రమాలపై సరిచూడటం అవసరం.( సర్వే నంబర్ వారీగా మరింత వివరాలు మరో కథనంలో )



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు...

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా,ఏప్రిల్2,ఖమ్మం:**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. కూసుమంచి మండలంలో ఇక నుంచి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుంటే ఆ వివరాలు సర్వేయర్ కు కూడా వెళ్తుందని అన్నారు. రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని,

మిగతా 4లో




# శిల్వరాజు కిడ్నాప్ నిందితులు అరెస్టు

- వివరాలను వెల్లడించిన సీఐ మురళి

**టీ మీడియా,ఏప్రిల్2, ముదిగొండ.:** గత నెల 25వ తేదీన ఇంటి నుండి ఖానాపురం వైపు వాకింగ్ కి వెళ్ళిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,పండ్రేగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్,ప్రస్తుత సర్పంచ్ భర్త పాము శిల్వరాజు గ్రామ సమీపాన గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన విషయం విధితమే. తెల్లవారుజామున కిడ్నాప్ అయిన శిల్వరాజు విషయాన్ని సతీమణి సర్పంచ్ స్వర్ణలత ముదిగొండ సీఐ వడ్డేపల్లి మురళికి ఫిర్యాదు చేశారు.సిఐ మురళి ప్రత్యేక చొరవతో రెండు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి హైదరాబాదు నుండి అదే సాయంత్రం నాలుగు గంటలకు శిల్వరాజును క్షేమంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి సీఐ మురళి సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించిన విషయం కూడా విధేతమే. అప్పటినుండి కిడ్నాపర్లపై కేసు నమోదు చేసి సీఐ సారథ్యంలో పోలీసులు దర్యాప్తు చర్యలు వేగవంతం చేశారు.దీంతో కిడ్నాప్లో ఘటనలో ఎనిమిది నిందితులతోపాటు,వాహనం సహకరించిన మరో ఇద్దరి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ వడ్డేపల్లి మురళి గురువారం తెలిపారు.కిడ్నాప్ కేసు ఘటన వివరాలను సిఐ మురళి వెల్లడించారు. కిడ్నాప్ ను సవాలుగా

మిగతా 4లో

# గ్రామసభలతో ప్రజాపాలన ప్రజలకు చేరువవుతోంది

- జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ మీడియా,ఏప్రిల్2,అశ్వాపురం** :ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామ, వార్డు స్థాయిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామసభలను పండగ వాతావరణంలో నిర్వహించేలా ప్రభుత్వం యంత్రాంగానికి మార్గదర్శకాలు జారీ చేసినట్లు చెప్పారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి అవగాహన కల్పించే వేదికగా ఈ గ్రామసభలు ఉపయోగపడతాయని అన్నారు . ముఖ్యంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పింఛన్లు, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను గ్రామ, వార్డు స్థాయిలో విస్తృతంగా వివరిస్తున్నట్లు తెలిపారు.త్వరలో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మరియు అల్పాహారం వంటి కొత్త పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.క్షేత్రస్థాయిలో పథకాల అమలులో పారదర్శకత కోసం



గ్రామస్థాయిలో పెండింగ్ దరఖాస్తులు, అర్హతలు, అవసరమైన ధృవీకరణ పత్రాల వివరాలను తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాభివృద్ధికి విద్య ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు గ్రామసభల్లో పాల్గొని సమస్యలను చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.వైద్య సేవల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.అశ్వాపురం గ్రామంలో

మిగతా 4లో



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**టీ మీడియా ,ఏప్రిల్ 2, ఖమ్మం** : ఖమ్మం పట్టణం పట్టణం ట్యాంక్ బండ్ లో ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒడ్డువైన నరసింహారావు, అమర్ గాని వెంకన్న కత్తిని నెహురు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్ బీసీ వెల్ఫేర్ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజులలో రాజుల అరాచకాలను ఎదిరిస్తూ బహుజనులకు రాజ్యాధికారం కోసం గెరిల్లా యుద్ధ ప్రావీణ్యతను సంపాదించి ఒక సామాన్య కల్లుగీత కార్మికుడి నుండి ఒక సర్దార్ గా ఎదిగి బహుజనుల కష్టాలను తీర్చాడు కావున ఆయన ఆశయాలను ఇప్పుడు బహుజనులు ఎస్సీ, ఎస్టీ బీసీలు తమ రాజ్యాధికారం కోసం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతూ రాజ్యాధికారాన్ని సంపాదించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం బీసీ నాయకులు పోతగాని రమణ కుమార్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ పేరు వెంకటరమణ యాదవ్, చిక్కుల వెంకటరమణ పాల్గొని నివాళులు అర్పించారు



## సైబర్ నేరాల్లో బ్యాంక్ ఉద్యోగుల పాత్ర

### కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్

**టీ మీడియా,ఏప్రిల్2 ,సత్తుపల్లి :** సైబర్ నేరాల కేసుల్లో బ్యాంక్ ఉద్యోగుల పాత్ర బయటపడుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన సైబర్ నేరాల కేసులో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితులు ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ, సి ఎస్ బి బ్యాంక్ చంద్రుగొండ మేనేజర్ అఖీల్, అబ్దుల్‌లకు సహకరించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. అరెస్టయిన వారిలో చంద్రుగొండ సి ఎస్ బి బ్యాంక్‌కు చెందిన కస్టమర్ రిలేషన్ ఆఫీసర్ ఒర్సు కృప, పెనుబల్లి మండలం బయ్యన్నగూడేనికి చెందిన కస్టమర్ రిలేషన్ ఆఫీసర్ మందా శ్రీహరిబాబు, చంద్రుగొండ మండలం మద్దుకూరుకు చెందిన బ్రాంచ్ ఆపరేషన్ మేనేజర్ జుంజునూరి రాధాక్రిష్ణలు ఉన్నట్లు తెలిపారు. ఈ ముగ్గురు నిందితులను సత్తుపల్లి సీఐ టి. శ్రీహరి అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఇదే కేసులో పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని వెల్లడించారు.

# ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ



### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**టీ మీడియా ,ఏప్రిల్ 2, బోనకల్:** ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ పెడుతుందని అన్నారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ, గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె. సైదులు, ఎఇఓ త్రివేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో విజయవంతమైన బ్లడ్ డొనేషన్ క్యాంప్






### ప్రాణదాతలు కండి -
### డి.యమ్ అండ్ హెచ్.ఒ. డా॥ రామారావు

**టీ మీడియా,ఏప్రిల్2 , ఖమ్మం:** యస్.బి.ఐ.టి. కళాశాలలో ఈ నెల 3, 4 తేదీలలో నిర్వహిస్తున్న ఆరోహన్, కళాశాల వార్షికోత్సవంలో భాగంగా గురువారం నిర్వహించిన మెగా బ్లడ్ డోనేషన్ క్యాంప్ విజయవంతం అయ్యింది. సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ రక్త దాన శిబిరాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి స్వయంగా రక్తదానం చేసి ప్రారంబించారు. తొలుత అతిధులు జ్యోతిప్రజ్వలన కావించి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డి.యమ్. అండ్ హెచ్.ఒ. రామారావు మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానం చేయడమేనని అన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల వారి ప్రాణాలు నిలబడతాయని తెలిపారు. ఒక రక్తం ప్యాకెట్ తో ముగ్గురు వ్యక్తులను కాపాడవచ్చని తెలిపారు. 60 సంవత్సరాలలోపు వారు ప్రతిఒక్కరు రక్తదానం చేయడానికి అర్హులేనన్నారు. ఒక ప్యాకెట్ రక్తంతో ముగ్గురు వ్యక్తులను బతికించవచ్చునని తెలిపారు. యువత 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం తయారై ఆరోగ్యవంతులుగా మారతారని వివరించారు. అయితే రక్తదానం చేసే సందర్భంలో రకరకాల అపోహలు తమ దృష్టికి వచ్చాయని అవి కేవలం సత్యదూరం అని యువత ఎటువంటి అపోహలను నమ్మకుండా ప్రతి 3 నెలలకు ఒకమారు రక్తదానాన్ని ఒక ఉద్యమంలా చేయాలని పిలుపునిచ్చారు. కొత్త రక్తం వచ్చినప్పుడు బి.పి., షుగర్ వంటి రోగాలు దరిచేరకుండా ఉండే అవకాశం ఉందన్నారు. దీనిని గుర్తించి యువత రక్తదానం చేయడంతో పాటు ఇతరులలో అవగాహనా పెంపొదించి రక్తదానం చేసేలా పాటుపడాలన్నారు. అనంతరం సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు సేవాభావంలో ముందుంటారన్నారు. దీనిలో బాగంగా కరోనా వంటి మహ్మమారితో పాటు ఖమ్మం నగరం వరదలలో మునిగిన సందర్భంగా వారు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. అదే విధంగా కళాశాల ఆరోహన్ సందర్భంగా పలు మానసిక, వృద్దుల అశ్రమాలలో అన్నదానం చేసినట్లు వివరించారు. సామాజిక స్పృహతో సేవాభావంతో ముందుకు సాగుతున్న తమ విద్యార్థులు ఎంతో గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులోను తాము ఇటువంటి సేవాకార్యక్రమాలు విసృతంగా చేపడతామన్నారు. దీని కోసం తమ కళాశాలో ఒక టీమ్‌ను ఏర్పాటుచేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం సుమారు 100 మంది విద్యార్థులు రక్తదానం చేసి ఆ రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్‌కు అందచేసారు. కాగా రక్తదానం చేసిన సదరు యువతను అతిధులతో పాటు కళాశాల యాజమాన్యం, అద్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.యస్. డా॥ రాజశేఖర్, ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా॥ రాజేశ్వర్, ప్రముఖ వైద్యులు నరెందర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ యన్. సందీప్, కళాశాల వైస్‌చైర్మన్ కె. శ్రీచైతన్య, ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూధార్ కార్డు కోసం భూముల సర్వే

### రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాపు జత

**టీ మీడియా,ఏప్రిల్2,కూసుమంచి :**
రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి చట్టం అమలు చేసేందుకు కూసుమంచి మండలంను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేశారని తహాశీల్దారు సైదులు తెలిపారు.సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి భూభారతి పోర్టల్లో అప్లోడ్ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేవరకు ప్రతి దశలో రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్ అలర్ట్స్ పంపిస్తారని చెప్పారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ, విక్రయ దారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ ప్రతి సర్వే మ్యాప్ (ఎల్పీఎం) యూనిక్ నెంబర్తోపాటు ప్రతి సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్ కూడా ఇస్తామని వెల్లడించారు. రైతులు దరఖాస్తు చేసుకున్న తర్వాత సర్వే నిర్వహించడానికి అవసరమైన 16 మంది సర్వేయర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాము, జ్యోతి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా దరఖాస్తులకు పరిష్కారం చూపాలి

**పాలకవర్గం సమస్యల పరిష్కారంకు**

**కలిసి పని చేయాలి**

**సీపీఐ(ఎం) నేత**

**కొండెబోయిన నాగేశ్వరరావు**



**టీ మీడియా,ఏప్రిల్02,సింగరేణి(కారేపల్లి):** ప్రజాపాలన 99 రోజుల ప్రజాప్రణాళిక గ్రామసభలలో వచ్చిన ప్రజా దరఖాస్తులకు పంచాయతీ పాలకవర్గం పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు కోరారు.గురువారం సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పంచాయతీలో సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గం కలిసి పనిచేసి ప్రజామన్నలను పోందాలని సూచించారు.సింగరేణి గ్రామంలో సర్వేనెంబర్ 38 కబ్జాకి గురికాకుండా హద్దులు నిర్ణయించాలని, బీసీ హాస్టల్ ఎస్ఎం హాస్టల్ కు సొంత భవనం నిర్మాణం చేపట్టాలని, కారేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ఏర్పాటు చేయాలని, బస్టాండ్ బస్ షెల్టర్ ఏర్పాటు తో పాటు నిర్మాణం పూర్తయిన ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.కస్తూరిబా,మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూల్, గవర్నమెంట్ హాస్పటల్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు వర్షాలకు మునకకు గురవుతున్నాయని వాటికి గుట్టకిందగుంపు గుట్ట వద్ద గోదాం నిర్మాణం సందర్భంగా తీసే మట్టిని వినియోగించాలని సూచించారు. గత ప్రజా పాలన గ్రామసభలో 400 మంది ఇందిరమ్మ ఇల్లు అర్హులుగా గుర్తించారని వారిలో కేవలం 75 మందికి మాత్రమే ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎల్ 2, ఎల్ 3 మిగిలిన లబ్ధిదారులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రైల్వే లైన్ కోసం ఇండ్లు, భూములు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు. కోతులు, వీధికుక్కలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.సింగరేణి కోల్ మైన్స్ సంస్థ నుండి సింగరేణి పంచాయతీకి అభివృద్ధి నిధులు తీసుకువచ్చేలా పాలకమండలి కృషి జరపాలని కోరారు. హిందూ దళిత స్మశాన వాటిక హద్దులు నిర్ణయించాలని, వేసవికాలం ప్రారంభమైనందున నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తు చేసుకున్న భూమిలేని పేదలు లందరికీ ఏడాది కి రూ.12వేలు ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ 500 సబ్సిడీ వినియోగదారుల అకౌంట్లో జమ కావడం లేదు,వాటిని జమ చేయాలని దానికి పాలకవర్గం ప్రభుత్వానికి తీర్మానం ద్వారా కోరాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వారికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి రావలసిన రూ.60 వేల బిల్లు వెంటనే చెల్లించాలని కోరారు.

# గ్రామసభలలో సమస్యలపై ఆర్జీలు

**ప్రభుత్వ పధకాలను వివరించిన అధికారులు**

**టీ మీడియా,ఏప్రిల్02,సింగరేణి(కారేపల్లి):** ప్రజాపాలన 99 రోజుల ప్రజాప్రణాళికలో భాగంగా సింగరేణి మండలంలోని 41 గ్రామ పంచాయతీలలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలలో అధికారులు ప్రభుత్వ అమలు చేస్తున్న పధకాలను ఏకరవు పెట్టారు. గ్రామసభలకు వచ్చిన ప్రజల సమస్యలపై ఆర్జీలను ఇచ్చారు. తాము ఇంతకు ముందు పెట్టిన పెన్షన్, సాదాబైనామా దరఖాస్తుల పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. గాదెపాడులో జరిగిన గ్రామసభలో ఫారెస్టు అధికారులు, విద్యుత్ సమస్యలను ప్రజలు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ దృష్టికి తీసుకవచ్చారు. ఫారెస్టు అధికారులు పోడు భూములలో విద్యుత్ లైన్ వేయకుండా అడ్డుకుంటున్నారని 28 మంది బాధితులు గ్రామసభలో ఆవేదనవ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన సర్పంచ్ రంజిత్ కుమార్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరిస్తానని తెలిపారు. పంచాయతీకి ఎన్నినిధులువచ్చాయి, ఎంతఖర్చు చేశారు.దేనికి ఖర్చు పెట్టారని గ్రామ స్వరాజ్ యాఫ్ ను ఉపయోగిస్తూ యువకులు అధికారులను ప్రశ్నించారు.సింగరేణి గ్రామపంచాయతీలో సర్పంచ్ మేదరి వీరప్రతాప్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో గ్రామస్తులు ప్రధాన రహదారివెంట సైడు కాలువలు అక్రమణలకు గురవుతున్నాయని పిర్యాదు చేశారు. గతంలో నోటీసులు ఇచ్చి అక్రమణలు తొలగించిన అధికారులు పర్యవేక్షణ లేక తిరిగి అక్రమణలు జరుగుతున్నాయని పిర్యాదులో పేర్కొన్నారు. సైడు కాలువలు పూడికతో నిండి మురుగు ఆగుతుందని దానిని తీయించాలని కోరారు. సభలో పాల్గొన్న ఎస్సై బైరు గోపి మాట్లాడుతూ సైబర్ మోసాలు పెరిగిపోయాయని ఆన్ లైన్ లో ఆర్డర్ పెట్టె వారు సెల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలనికోరారు. ఇతరులకు ఓటీపీలు చెప్పవద్దన్నారు. యువత డ్రగ్స్ తీసుకోవటం ద్వారా జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు. డ్రగ్స్ వినియోగించిన, సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అనుమానం ఉన్న వారిపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేశామని తెలిపారు.భాగ్యనగర్ తండాలో సర్పంచ్ బానోత్ హిరాలాల్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామసభలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావల్సి ఉండగా, మిర్చి ఏరివేత, కోతుల కాపలకు గ్రామస్తులు చేను పనులకు వెళ్లటంతో 11 గంటల తర్వాత సభలు అధికారులు ప్రారంభించారు.ఈ గ్రామసభలలో ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఎంఈఓ దుగ్గిరాల జయరాజు,ఏవో బట్టు అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



# ప్రజా పాలనతో సత్వర పరిష్కారం

**రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత**



**టి మీడియా, ఏప్రిల్ 2 ,కూసుమంచి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విద్యాలత అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాలేరు గ్రామ సభ గురువారం సర్పంచ్ .బానోతు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది అంబేద్కర్ భవనులు జరిగిన సభలో విద్యాలత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన వ్యవస్థతో ప్రణాళిక ప్రకారం ప్రాధాన్యత నిస్తూ గ్రామ ప్రగతిని సాధించేందుకు ప్రజలకు ఎంతో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజాహితం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ గృహ మంజూరి, నిర్మాణాలు జరుగుతున్నాయని ,ఇంకా మిగిలిన పేదలందరికీ లబ్ధి చేకూర ఉందని ఆమె చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం నిధుల పెంపుతో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు .ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు సౌకర్యం తో పాటు, రైతు భరోసా, 500 బోనస్, పెన్షన్ల పెంపు ,సన్న బియ్యం పంపిణీ తదితర పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని విద్యాలత పేర్కొన్నారు గ్రామ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సరఫరా, పరిశుభ్రత విషయములో రాజీ పడబోమని, అలాగే అన్ని రంగాల్లో గ్రామ అభివృద్ధికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై గ్రామస్తులు సభ దృష్టికి తెలియజేసి, అధికారులకు ఫిర్యాదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, డిపిఓ రాంబాబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారిని అనురాధ, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, వివిధ అధికారులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

**టీ మీడియా,ఏప్రిల్02,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. తురుష్క సైనికుల ఆగడాలపై తిరుగుబాట్లు తో ప్రారంభించిన సర్దార్ పాపన్నగౌడ్ భూ స్వాములు, జమిదార్లకు వ్యతిరేకంగా కులమతాలకు అతీతంగా పోరాడారన్నారు. పాపన్న ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రంథాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు

**విజ్ఞానాన్ని పంచుటలో**

**ముందంజలో చైర్మన్ వీరబాబు**



**టీ మీడియా ,ఏప్రిల్ 2, సుజాతనగర్:** భద్రాద్రి కొత్తగూడెం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలి లో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో గ్రామపంచాయతీ నందు నూతన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగినది గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అత్యంత చొరవ తీసుకొని పబ్లిక్ రీడింగ్ రూమ్ మంజూరు చేసారు.గ్రంథాలయలు దేవాలయాలని గ్రంథాలయాలు ఉపయోగించుకోవడం వల్ల మనిషి సమాజంలో ఒక మంచి ఆలోచనపరుడుగా మారడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు పునాదులు వేసుకోవడానికి మార్గాలు అని సమాజంలో ఒక మనిషి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే గ్రంథాలయాలు అందులో ఉండే పుస్తకాలు పాత్ర అతి ముఖ్యమైనది అని పసుపులేటి వీరబాబు అన్నారు అత్యంత చొరవ తీసుకొని గ్రంథాలయ ఏర్పాట్లు చేశారు.పబ్లిక్ రీడింగ్ రూమ్లి ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి సహాయ సహకారాలను అందించారు సర్వారంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉంది అని సర్పంచ్ సునీత సంతోషాన్ని వ్యక్తపరిచారు.గ్రంథాల ఏర్పాటు చేయడంతో పని పూర్తి కాలేదని పౌరులు గ్రామ ప్రజలు దాన్ని వినియోగించుకున్నప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు, గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పుస్తకాలు అందించి సమాజ అభివృద్ధి పాటుపడాలని వీరబాబు గారు సూచించారు టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధిలో వీరబాబు చేయుచున్న అభివృద్ధి రాష్ట్రంలోని మంచి పేరు పొందిందని గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్వారం సర్పంచ్ సునీత, సహకార సొసైటీ మాజీ చైర్మన్ మంద వీర హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబుగారు ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతం



**టీ మీడియా ,ఏప్రిల్ 2,అశ్వరావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10:00 గంటలకు సర్పంచ్ గుజ్జల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ గ్రామ సభకు గ్రామ ఉప సర్పంచ్ చింతలపాటి మురళి గ్రామ సెక్రటరీ మహాదేవ గోపి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు పంచాయితీ కార్యవర్గ సభ్యులు వార్డ్ మెంబర్లు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ మహాదేవ గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, వివిధ సంక్షేమ పథకాలు, 99 రోజుల కార్యచరణ (ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక) గురించి గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేశారు.అదేవిధంగా గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు మరియు భవిష్యత్ కార్యాచరణపై గ్రామసభలో చర్చించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని ఈ గ్రామసభ మరోసారి స్పష్టం చేసింది.

## ఆస్తుల అటాచ్‌మెంట్

నుంచి 10 లక్షలకు పైగా విలువ చేసే ఐదు వాహనాలను సీజ్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడించారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తూ భారీగా వసూళ్లు చేసిన ము॥ఠాపై కేసులు నమోదు అయ్యాయి. ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ సహా ఇతర స్టేషన్లలో నమోదైన కేసుల దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయి. విచారణలో బల్లి శ్రీనివాస్ అలియాస్ శ్రీను, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య అలియాస్ కృష్ణ, కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణాచారి తదితరులను కస్టడీకి తీసుకుని విచారించారు. విచారణలో సుమారు 1549 మంది బాధితుల నుంచి రూ.2,88,38,100 వసూలు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని అధికారులు తెలిపారు. ఆ డబ్బులో కొంత భాగాన్ని కోర్టు ఖర్చులు, ర్యాలీలు, సర్వేలు, భూదాన్ వినోబా నవోదయ కాలనీలో తాత్కాలిక సౌకర్యాల పేరుతో ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు, స్థిర ఆస్తుల కొనుగోలుకు వినియోగించినట్లు వెల్లడైంది.

**ఆస్తుల గుట్టు విప్పిన విచారణ**

తాళ్లూరి కృష్ణ ఏపీ 20 టి ఏ 1363 నంబర్ ట్రాక్టర్ కొనుగోలు చేయడంతో పాటు కవిరాజ్ నగర్ రోడ్డు నెంబర్ 1లో 64.54 గజాల విస్తీర్ణంలో ఇంటిపై 19 లక్షల 90 వేల రూపాయలు వెచ్చించి రెండు అంతస్తులు నిర్మించినట్లు తెలిసింది. బాణాల లక్ష్మణాచారి టిఎస్ 05 ఈఆర్ 1100 నంబర్ హీరో డీలక్స్ మోటార్ సైకిల్ కొనుగోలు చేసినట్లు గుర్తించారు. పోలెబోయిన ముత్తయ్య టిఎస్ 28 టి 2868 నంబర్ టాటా మ్యాజిక్, టిఎస్ 04 యూఈ 6290 నంబర్ టాటా ఇంట్రా వాహనాలను వినియోగించినట్లు బయటపడింది. కొప్పెర వెంకన్న టిఎస్ 29 బి 8489 నంబర్ స్ప్లెండర్ మోటార్ సైకిల్‌తో పాటు 10 లక్షల విలువ గల ఇంటి స్థలం కొనుగోలు చేసి, తన కుమారుడి చదువులకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. చిప్పలపల్లి వీరయ్య 4 లక్షల 48 వేల 744 రూపాయల నగదును, మరో 10 లక్షల రూపాయలను ఎన్కూరుకు చెందిన వ్యక్తి వద్ద ఉంచినట్లు గుర్తించారు.

**ఆస్తుల అటాచ్మెంట్‌కు సన్నాహాలు**

నిందితుల వద్ద ఉన్న మొత్తం స్థిర, చర ఆస్తుల విలువ సుమారు 44 లక్షల 78 వేల 744 రూపాయలుగా అంచనా వేశారు. ఇందులో ఐదు వాహనాలు 10 లక్షల 40 వేల రూపాయలు, ఇల్లు 19 లక్షల 90 వేల రూపాయలు, ఇంటి స్థలం 10 లక్షలు, బ్యాంక్ ఖాతాల్లో 4 లక్షల 48 వేల 744 రూపాయలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తుల అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కస్టడీ విచారణ అనంతరం నిందితులను న్యాయస్థానానికి హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. భూదాన్, ప్రభుత్వ భూముల పేరుతో ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## భూ సమస్యల శాశ్వత

ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నామని ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో మిగిలిన మండలాలకు దీనిని ప్రభుత్వం విస్తరిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## శిల్వరాజు కిడ్నాప్ నిందితులు అరెస్టు

తీసుకున్న పోలీస్ లు ఖమ్మం రూరల్ ఎసిపి బి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు,ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.వడ్డేపల్లి మురళి సారధ్యంలో ఎస్సై టి అశోక్ తోపాటుగా,సిబ్బందిని రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి హైదరాబాద్ వారి లొకేషన్ ట్రేస్ చేస్తూ,గంటల వ్యవధిలోసెలవరాజుఉన్న లొకేషన్ గుర్తించి ఆచూకీ తెలుసుకున్నారు.పండ్రేగుపల్లిలో షేక్ ఇబ్రాహీం షేక్ ఫక్రుద్దీన్ అను అన్నతమ్ములకు 8 ఎకరాల భూమి పంపకాల విషయంలో భూతగాదా ఉన్నది.షేక్ ఫక్రుద్దీన్ తన తల్లిదండ్రులను పట్టించుకోకుండా హైదరాబాద్ లో ఉంటున్నందున షేక్ ఇబ్రాహీం తన తల్లిదండ్రులను సంరక్షిస్తున్నాడని తల్లిదండ్రులను సాధినందుకు గ్రామంలో ఉన్న పెద్ద మనషులు షేక్ ఇబ్రాహీంకు మూడు ఎకరాల భూమిని ఇవ్వమని చెప్పారని,అందులో శిల్వరాజు కూడా షేక్ ఇబ్రాహీంకు సపోర్ట్ చేస్తున్నాడని కక్ష పెంచుకొని,ఈసంవత్సరం జనవరి నెలలో షేక్ ఫక్రుద్దీన్ అతని కొడుకులు బోదల సాహెబ్,అలియాస్ ముస్తఫా,షేక్ ఖాసింసాహెబ్ కలిసి హైదరాబాద్ నుండి కిరాయి మనుషులని తీసుకు వచ్చి భూమిలో ఫెన్సింగ్ వేస్తుండగా,ఈవిషయం తెలిసి పాము శిల్వరాజు జనాలను తీసుకు వచ్చి ఫెన్సింగ్ వేయకుండా అడ్డుకున్నాడు.పాము శిల్వరాజు ప్రతి దాంట్లో అడ్డుపడుతున్నాడు,అతను బతికి ఉండగా భూమి వారికి దక్కదని,అతడిని ఎలాగైనా అంతం చేయాలని,వీరు ముగ్గురు తండ్రి కొడుకులు కలిసి పథకం పన్ని హైదరాబాద్ కు చెందిన బోదల్ సాహెబ్ స్నేహితులైన (1) సయ్యద్ మహమ్మద్ ఏ బాబా, (2) మెయిర్బాన్ సింగ్, (3) డంగి సిక్లికర్ కులజీత్ సింగ్, (4) డంగి సిక్లికర్ ఆజాద్ సింగ్, (5) ఇస్మాయిల్, (6) కోమల (7) ఎండి నూర్ (8) వరికుప్పల తారుణ్ అను ట్రాలీ ఆటో డ్రైవర్ తో మంతనాలు చేసి,శిల్వరాజును చంపితే 15 లక్షలు షఉపారీ ఇచ్చే విధంగా మాట్లాడినారు.అడ్వాన్స్ గా 5 లక్షలు ముట్ట చెప్పినారు.వారు అనుకున్న పథకం ప్రకారంగా పై ఎనిమంది వ్యక్తులు ఒక అశోక్ లేలాండ్ ట్రక్,ఒక స్విఫ్ట్ డిజైర్ వాహనంలో హైదరాబాదులో కత్తులు,ఇనుప రాడ్లు,పెట్రోల్ క్యాన్ వేసుకొని గత నెల 24 న రాత్రి బయలు దేరి తెల్లవారి 25న ఉదయం 05.30 గం,,ల సమయంలో శిల్వరాజు ఖానాపురం రోడ్డుకు వాకింగ్ కు వస్తాడని తండ్రీ కొడుకులు ఇచ్చిన సమాచారం మేరకు అతడి కోసం ఎదురు చూస్తుండగా శిల్వరాజు ఒంటరిగా నడుచుకుంటూ వస్తుండగా అడ్డం తిరిగి బలవంతంగా అతడిని వారి వాహనంలో ఎక్కించుకుని కొట్టుకుంటూ చంపుతామని బెదిరిస్తూ,ఎవరూ గుర్తు పట్టకుండా మధ్యలో స్విఫ్ట్ డిజైర్ వాహనంలోకి మార్చి అక్కడినుండి కొట్టుకుంటూ హైదరాబాద్ తీసుకు వెళ్ళినారు. ఇక్కడ బయలు దేరిన దగ్గర నుండి ప్రతి విషయం సయ్యద్ మహమ్మద్ ఏ బాబా,వీడియో తీస్తూ బోదలసాహెబ్ కు పంపిస్తూ,ఎక్కడ వరకు వచ్చింది ఫోన్ చేసి చెపుతున్నాడు.మధ్యలో ఒకసారి కుటుంబసభ్యులతో బెదిరించి మాట్లాడించి,సిటీ మొత్తం తిప్పి ముదిగొండ పోలీస్ వారి చూపించిన చాకచక్యానికి ఎల్బీ నగర్లో వదిలి కిడ్నాపర్లు వెళ్లిపోయారని సీఐ పేర్కొన్నారు. అప్పటినుండి ముద్దాయిల కోసం వెదుకుతుండగా, అందరూ కలిసి హైదరాబాద్ నుండి వైజాగ్ కు వారు ఉపయోగించిన వాహనాలలోనే పారిపోతుండగా,వారి కదలికలను పసిగట్టిన పోలీస్ వారు,తెల్దారుపల్లి టోల్ ప్లాజా వద్ద గురువారం ఉదయం 08 గం,,లకు అరెస్ట్ చేసినట్లు సీఐ చెప్పారు.ముద్దాయిల వద్దనుండి ఒక అశోక్ లేలాండ్ ట్రక్,ఒక మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్, రూ,, 1,05 వేలు నగదు,8 సెల్ ఫోన్లు స్వాధీన చేసుకున్నట్లు సీఐ మురళి వివరించారు.

**ముద్దాయిల వివరాలు**

1.ముస్తఫా ఏ బోదల్ సాహెబ్,బండ్లగూడ జాగీర్, రాజేంద్ర నగర్,హైదరాబాద్,సొంత గ్రామం పండ్రేగుపల్లి.2,షేక్ ఫక్రుద్దీన్,పండ్రేగుపల్లి గ్రామం3-షేక్ ఖాసింసాహెబ్ మెడికల్ ఎక్విప్మెంట్ సేల్స్ వ్యాపారం,నాగోల్,ఎల్బీనగర్, హైదరాబాద్, సొంత గ్రామం పండ్రేగుపల్లి,4.సయ్యద్ మహహమ్మద్ అలియాస్ బాబా అత్తాపూర్, హైదరాబాద్.5-డంగి మయిర్బాన్ సింగ్ మియాపూర్, హైదరాబాద్.,6,డంగి సిలికర్ కుల్జిత్ సింగ్,మల్కాజిగిరి, హైదరాబాద్.7.సిలికర్ ఆజాద్ సింగ్,మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్8,సయ్యద్ ఇస్మాయిల్,మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్.9.రొక్కం కోమల నగర్,వాంబేకాలనీ,మేడ్చల్మల్కాజిగిరి, హైదరాబాద్.10,వరికుప్పల తరుణ్,అశోక్ లేలాండ్,ఓనర్, డ్రైవర్,వాంబేకాలనీ,మేడ్చల్, మల్కాజిగిరి హైదరాబాద్. మాఫియా ముఠా చర్యలను ఉక్కు పాదంతో అణిచివేస్తామని సీఐ వడ్డేపల్లి మురళి హెచ్చరించారు.

## గ్రామసభలతో ప్రజాపాలన ప్రజలకు చేరువవుతోంది

అమలు చేసిన పథకాల వివరాలను వెల్లడిస్తూ,రైతు భరోసా కింద 1,369 మందికి రూ. 2.34 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు కింద 58 మందికి రూ. 2.90 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా రూ. 75.58 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు .గ్యాస్ సబ్సిడీ కింద 1,000 మందికి రూ. 20.11 లక్షలు, చేయూత పింఛన్ల ద్వారా 803 మందికి రూ. 19.33 లక్షలు అందించినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,156 మంది లబ్ధి పొందినట్లు చెప్పారు.కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ కింద 153 మందికి రూ. 82.09 లక్షలు, 1,235 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ. 585.69 లక్షలు, వడ్డీ లేని రుణాలుగా రూ. 28.14 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించి, వాటి అమలుపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు.గ్రామసభల్లో స్థానిక సమస్యలపై చర్చించి, ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి తీర్మానాలు చేయాలని సూచించారు. ఈ వివరాలను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు.గ్రామస్థాయిలో ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ సవర్లాల్, ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్, , మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంఈఓ వీరాస్వామి, తాసిల్దార్, అన్ని శాఖల అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## గ్రామ సభల వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటి..?

**టీ మీడియా ,ఏప్రిల్ 2, ఎర్రుపాలెం**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల నిర్వహణ వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటో చెప్పాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల సందర్భంగా ఎర్రుపాలెం కామ్రేడ్ స్వర్గీయ రామిశెట్టి పుల్లయ్య భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభాకరరావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజులలోనే పెన్షన్ పెంపుతో పాటు 57 సంవత్సరాల వయసు కలిగిన కొత్త వారికి కొత్త పింఛన్లు మంజూరుచేస్తామని ప్రకటించి రెండున్నరేళ్లవుతున్నా అమలుకు నోచుకోలేదన్నారు. భారీ ప్రకటనలతో ప్రచారం కోసం పెద్ద ఎత్తున గ్రామసభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం కేవలం మొక్కుబడిగానే సభలు మిగిలిపోతున్నాయని, గత గ్రామ సభలలో ప్రజల నుండి తీసుకున్న ఫిర్యాదులు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకొని చేతులు దులుపుకోవటానికేనా.. అని ప్రశ్నించారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల వద్ద నుండి పదేపదే దరఖాస్తులు స్వీకరిస్తూ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. గ్రామసభలలో సంక్షేమ పథకాలు, పెన్షన్లు మంజూరు కోసం ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారన్నారని వారి ఆశలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనర్హుల పేరుతో రెండు లక్షలపైన పెన్షన్లు తొలగించారని, అర్హులకు మాత్రం నూతన పెన్షన్‌లు మంజూరు చేయడంలో తాత్సారం వహిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ గద్దెనెక్కిన 2024 జనవరిలో ప్రజాపాలన పేరిట గ్రామసభలు నిర్వహించి కొత్త పింఛన్లకు దరఖాస్తులు స్వీకరించిందని, మరల గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం పబ్బం గడుపుకోవటానికేనా అని ఆవేదన చెందారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆరు గ్యారెంటీల అమలులో ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ వ్యాలిడిటీ అయిపోయిందన్న షాక్ చూపించి పెన్షన్ నుంచి తొలగిస్తున్నారని, పునరుద్ధరణ చేసుకున్న అనంతరం కూడా పెన్షన్ ఇవ్వట్లేదని దివ్యాంగులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం పెన్షన్ ఇవ్వటం భిక్ష కాదని వారి హక్కు అని పదేపదే ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్ పుస్తకాలు తీసుకుంటున్నారే తప్ప పింఛన్ మంజూరు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దూదిగం బసవయ్య, నక్క పుల్లారావు, సాయి, గుమ్మడి, యాలాద్రి, వెంకటేశ్వరరావు, సమీర్, శ్రీను, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా గ్రామసభల నిర్వహణ

**• ఎంపీడీవో డి.శ్రీను**

**టీ మీడియా ,ఏప్రిల్ 2, ఆళ్ళపల్లి**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా గ్రామ సభలు ఘనంగా నిర్వహించారు. ఆళ్ళపల్లి గ్రామ పంచాయతీలోని రైతు వేదికలో సర్పంచ్ వాసు సుస్మిత అధ్యక్షతన నిర్వహించిన సభకు స్థానిక ఎంపీడీవో డి.శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. త్వరలో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి కొత్త పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో పారదర్శకత కోసం



గ్రామస్థాయిలో పెండింగ్ దరఖాస్తులు, అర్హతలు, అవసరమైన ధృవీకరణ పత్రాల వివరాలను తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శిస్తామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆళ్ళపల్లి గ్రామంలో అమలు చేసిన పథకాల వివరాలను వెల్లడిస్తూ.. రైతు భరోసా కింద 952 మందికి రూ.5712000/- లు, ఇందిరమ్మ ఇళ్లు కింద 30 మందికి రూ.1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా 548 మందికి రూ.104924/-లు, చేయూత పింఛన్ల ద్వారా 280 మందికి నెలకు రూ.564480 లు అందించినట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ కింద 50 మందికి రూ.505800 లు, 392 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ లో 65 గ్రూపుల్లో 15 గ్రూపులకు లింకేజీలో లేనట్లు, మొత్తం 527 సభ్యులు ఉన్నట్లు, ఇందిరమ్మ చీరలు 527 మందికి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంఈఓ కొమరం శాంతారావు, ఉప సర్పంచ్ సయ్యద్ ఆరిఫ్, ఆయా శాఖల సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, నామ మాత్రంగా ప్రజలు పాల్గొన్నారు.